17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,18 ఫిబ్రవరి 2024

అర్హులైన పేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

- ప్రభుత్వ భూ పరిరక్షణ కమిటీ డిమాండ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ భూ రక్షణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యంతో ఇండ్లస్థలాలు మంజూరు కానిపేదలకు, మున్సిపల్ కార్మికుల కు కాలని ఇవ్వాలని విలేకర్లకు స్థలాలు ప్రకటించాలని తదితర అంశాలపై ప్రభుత్వ భూపరిరక్షణ కమిటి ఈనెల 19తేది సోమవారం పిఠాపురం ఎమ్మ ఆర్వో కార్యాలయం ఎదురుగా నిరహార దీక్ష చేబడుతున్నట్టుగా ప్రకటించారు. స్థానిక ఆర్.ఆర్ పార్కులో శనివారం కన్వీనర్ సాకా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ ఊరిప్రజలకు ఆ గ్రామ, పట్టణ పరిధిలోనే ఇవ్వాలని, అలాకాకుండా... ఏళ్ల తరబడి నివాసం ఉన్నవారిని వేరే ప్రాంతాలకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. స్థలాలు మంజూరు చేస్తానని పలు మార్లు ఆపీసుచుట్టు తిప్పుకుని బదిలీ అయిన యు. కొత్త పల్లి తాల్దార్ వారిని, పిఠాపురం తాశీల్దార్ వారిమీద చర్యలు చేబట్టాలని, ఎకరాలు భూమి కబ్జాకు గురవుతున్నా... అధికారులు పట్టించుకోరు గాని పేదవాడిస్థలం మంజూరు కు ఏన్నో రూల్స్ పెడతారని అన్నారు. అందుకే ప్రభుత్వ భూమి ప్రజలకే ఇండ్లస్థలం రూపంలోనో.. సాగుకనో పేదలకే చెందాలనే ముఖ్య ఉద్దేశంతో అన్ని పార్టీలు కలయికతో కమిటీగా ఏర్పడి ఈదీక్ష చేబట్టాలని అధికారులు, ప్రభుత్వం, మాప్రయత్నానికి సహకరించాలని వారుకోరారు. ఈ దీక్ష కు నియోజకవర్గ స్థలాలు పొందని పేద ప్రజలు, కార్మికులు పాల్గొంటారని, పిఠాపురం ఎమ్మార్వో కార్యాలం ఎదురుగా దీక్ష చేబడుతున్నట్టుగా కమిటీ సభ్యులు మీడియాకి వివరించారు.

అంతా మా ఇష్టం

- అడిగితే చంపేస్తాం
- ప్రైవేట్ వ్యక్తుల బెదిరింపులు
- కనపడని హుండీ



కాకినాడ, మేజర్న్యూస్ ప్రతినిధి : ఆ ఆలయం దేవాదాయ శాఖకు చెందింది.ఆలయంలో జరిగిన అక్రమాలుబయటపెడితే చంపేస్తామంటూ హెచ్చరి కలు జారీ చేస్తున్నారు. కాకినాడ జిల్లా కరప మండలం యండమూరు గ్రామంలో శ్రీవెంకటే శ్వరస్వామివారి ఆలయం ఉంది. ఈ ఆలయ అర్చకునికి సుమారు 9 ఎకరాల ఈనాం భూములు ఉన్నాయి. అదేవిధంగా ఆలయానికి భూములు ఉన్నాయి. భీష్మ ఏకాదశి రోజు స్వామివారి కల్యాణముంది. కళ్యాణం కోసం ఒక లక్ష 35 వేలు కేటాయించారు. వాస్తవానికి ఈ ఆలయానికి ఈఓ ఉన్నారు. వంశపారంపర్య ధర్మకర్తలు ఎవరూ లేరు. కాబట్టి ఆలయ ఈవో ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరగాలి. కానీ నలుగురైదుగురు వ్యక్తులకు పెద్దలు అప్పగించేసారు. వారి ఆధ్వర్యంలో కళ్యాణం జరిగేందుకు వారి చేతికి డబ్బులు ఇచ్చేస్తున్నారు. వారు చెప్పిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. వారు చెప్పిన విధంగానే ఊరేగింపు, వారు చెప్పిన బ్యాండు పెట్టాలి. ఇక ఆలయంలో ఎలాంటి వస్తువులు కొనాలన్నా టెండర్లు పిలవాలి కాని ఇక్కడ అలాంటివి ఉండవు. నేరుగా ప్రైవేట్ వ్యక్తులకు డబ్బులు ఇచ్చేస్తారు. వారే కొనుగోలు చేస్తారు. ఎక్కడ కొంటారు తెలియదు. టెండర్లు పిలవరు. పూర్తిగా గోల్మాల్ వ్యవహారం జరుగుతోంది. ఇదే విషయంపై పత్రికలో వార్తలు రాస్తే విలేకరులను చంపేస్తామంటూ కొందరు ఆలయంలో సమావేశం పెట్టుకున్నారు. ఈ విషయాన్ని ఈఓ ను అడిగితే సమావేశం జరిగిన విషయం మాకు తెలియదు అంటున్నారు.ఎవరిప్రోత్బలంతో సమావేశం జరిగిందని స్థానికులు నిలదీస్తున్నారు. ఆలయం దేవాదాయశాఖకు చెందినది. ఆలయంలోఇంత గోల్మాల్ జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. వారికి కూడా మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ చెందిన భూములు పారదర్శకంగా వేలం నిర్వహించాలి.అయితే కొన్ని భూములను తనఖా పెట్టినట్లు గ్రామ మాజీ ఉపసర్పంచ్ నులుకుర్తి వీరన్న తెలిపారు. భూములు తనఖా పెడితే దేవాదాయశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. భూములు తనఖా వ్యవహారంపై డిప్యూటీ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరుతున్నారు.ఇక కళ్యాణానికి సంబంధించి ఏకార్యక్రమం జరపాలన్నా దేవాదాయశాఖ అధికారులు నిర్ణయం తీసుకోవాలి. కానీ నలుగురు ఐదుగురు వ్యక్తులు చెప్పిన విధంగా బ్యాండు, అలాగే ఆర్కెస్ట్రా ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. దేవుడు గుడి వద్ద ఆర్కెస్ట్రా ఏమిటి అంటే సమాధానం లేదు.

కాని మీడియాని మాత్రం చంపేస్తామంటే ఈవో, సిబ్బంది చంకలుగుద్దుకుంటున్నారు. మరోపక్క దేవాదాయశాఖ ఉన్నతాధికారులఆదేశాల మేరకు ఆలయంలో హుండీ ఏర్పాటు చేశారు. కానీ ఈ హుండీని బయటికి కనపడకుండా అంటే భక్తులు డబ్బులు వేయకుండా లోపల దాచిపెడుతున్నారు. శనివారం ఉదయం వందల సంఖ్యలో భక్తులు వచ్చారు. హుండీ లేదు. దీంతో ఆలయానికి వచ్చే ఆదాయానికి గండిపడింది. ఈవో,గుమస్తారాలేదు.హుండీఎక్కడ పెట్టారో తెలియదు మేమేం చేస్తామని సిబ్బంది చెప్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు చేస్తామని ధార్మిక సంఘాల ప్రతినిధులు వెల్లడించారు. భూములు తనఖా, టెండర్ నోటీసులు లేకుండా లక్షలాది రూపాయల సామాన్లు కొనుగోలు, అదేవిధంగా జీతాల కోసం లక్షల రూపాయల వెచ్చింపు తదితర అవినీతి జరుగుతున్నా డిప్యూటీ కమిషన్ ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు. దీనిపై హైకోర్టులో కేసు వేస్తున్నట్లు వెల్లడించారు.

రాజధాని ఫైల్స్ సినిమాతో

జగన్‌రెడ్డి వెన్నులో వణుకు

- మాజీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ,మేజర్న్యూస్ : రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోంది అని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.రాజధానిఫైల్స్సినిమాను వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి దేవి మల్టీప్లెక్స్ థియేటర్ నందు తిలకించారు. రాజధానిఫైల్స్ సినిమాను వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కొరకు దేవిమల్టీప్లెక్స్ మరియు గీత్ థియేటర్నందు స్పెషల్షో తీసుకున్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిపై జగన్ రెడ్డి చేసిన అరాచకాలపై తీసిన రాజధాని ఫైల్స్తో తాడేపల్లి పేలస్కు బీటలు ఏర్పడాయిని, అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులు బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ రెడ్డి ప్రభుత్వం దిగజారిందన్నారు. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని, రాజధాని ఫైల్స్ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ నాయకులు కోర్టుకు వెళ్లి నిలుపుదలకు కుట్రలు పన్నారని, 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా రాజధాని ఫైల్స్ సినిమా నిలిచిందని వనమాడి అన్నారు. 5కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని ఛిద్రం చేసిన తుగ్లక్ జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసాడని, ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి,రాజకీయ లబ్ది పొందాలని చూశాడని, అసెంబ్లీ సాక్షిగా అమరావతికిమద్దతు తెలిపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతోమాటమార్చి మడమ తిప్పాడన్నారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణచూసిఓర్వలేకవైసీపీ నాయకులు సైకో చేష్టాలు చేస్తున్నారన్నారు.రాజధాని నిర్మించడం జగన్కు చేతకాదని, నిన్నటి దాక మూడు రాజధానుల పాట పాడిన జగన్ రెడ్డి నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని నాటకాలు ఆడుతున్నాడంటూ మండిపడ్డారు. మూడు రాజధానులపేరుతో ఏపీని నిలుపు దోపిడి చేసారని, ఐదేళ్లలో దోచుకోవడం,దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదని, రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని జగన్ రెడ్డి నిలిపాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు,బచ్చుశేఖర్,తాజద్దీన్, ఎస్.కె.రహీమ్, ఎం.డి. ఆన్సర్, తుమ్మల సునీత రమేష్, దండిప్రోలు నాగబాబు, మీసాల సునీత, బంగారు సత్య నారాయణ, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గుడ్ న్యూస్ -నీతి ఆయోగ్‌లో రిజిస్ట్రేషన్

వి.ఆర్.పురం,మేజర్న్యూస్ : గుడ్ న్యూస్, ఎన్నో అద్భుతమైన సేవా కార్యక్రమాలు, ఇప్పటి వరకు 832, సేవా కార్యక్రమాలు నిర్వహించామని మీకోసం మేమున్నాం చైర్మన్ నీలి ప్రకాష్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఈ సంస్థసభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ చేసే సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరికీ పేరు,పేరున,ధన్యవాదాలు తెలియజేశారు. "భారత ప్రభుత్వం" ద్వారా "ఇన్కమ్ట్యాక్స్"ఇంప్లీమెంటేషన్, "అవైల్ ఫెషిలిటీ"రావడంతో సంస్థసబ్యుల సహకారం, మరువలేనిదని ఆయన హర్షం వెలిబుచ్చారు. ఈమీకోసం మేమున్నాం సంస్థసహకారంలో ఉద్యోగులు, వ్యాపారులు,వాణిజ్య సంస్థలు,చేస్తున్న సహాయ సహకారాలు వేలకట్టలేనివని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంస్థ చేసే కార్యక్రమాలు,దేనికదే భిన్నంగా ఉంటాయని,అన్నీవిధానాలుగా సేవ చేయడమే సంస్థలక్ష్యంగా ముందుకువెళ్తుందని, ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.ప్రతీ ఆదివారం అన్నదానం,కార్యక్రమాలు, నిరంతర ప్రక్రియ వైద్య సేవలకు,సహాయ సహకారాలు,(నిరుపేద& మధ్య తరగతి పేదలకు)చదవుకునే ఇంట్రస్టు ఉండి స్తోమత లేనివారికి విద్యాకోసం డబ్బులు సర్దుబాటు చేయడం,పేదలకు అన్నీ రకాలుగా సహాయం చేయడం,గేమ్స్,ప్రోత్సహించడం ముందుకు వెళ్లేందుకు సహకరించడం,ఈమీకోసం మేమున్నాం సంస్థ కార్యకలాపాల్లో ముక్యమైనఅంశాలని ఆయన వివరించారు.ఈసమావేశంలో ప్రభుదాస్,జవ్వాది సతీష్,దొడ్డి సూర్యచందర్ రావు,దొడ్డి తాతారావు,సంస్థ సబ్యులు,అభిమానులు,శ్రేయోభిలాషులు, తదితరులు హాజరయ్యారు.

ఓటరును ప్రలోభపెడితే కఠిన చర్యలు

- ఎస్.ఐ.హరీష్ కుమార్

అల్లవరం,మేజర్న్యూస్:యెంట్రుకోనగ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్అధ్యక్షన"ఎన్నికల నిర్వహణ" మరియుఎన్నికలప్రశాంతవాతావరణంలో నిర్వహించుటకు గాను అవగాహన సదస్సునుఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అల్లవరం మండలం అధికారి ఎస్.ఐ.హరీష్ కుమార్ గ్రామ ప్రజలకు, వివిధ పార్టీలనాయకులకు,ప్రజాప్రతినిధులకు,అధికారులకుపలు అంశాల పై అవగాహన సదస్సునిర్వహించి,ఎన్నికలప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అందరు సహకరించవలసిందిగాకోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకో వాలన్నారు.ఈసందర్భంగా ఎస్.ఐ.హరీష్కుమార్ మాట్లాడు తూ గ్రామంలో ఓటరును ఎవరు ప్రలోభపెట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విధినిర్వహణలో అత్యుత్తమ సేవ సేస్తున్న ఎస్.ఐ.హరీష్ కుమార్‌ను గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ గ్రామ ప్రజలు సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వివిధపార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, వాలంటీర్లు, సచివాలయఉద్యోగులు,ఫీల్డ్అసిస్టెంట్, యని మాటర్లు, గ్రామపంచాయితీకార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు

- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి
- వాలంటీర్ల సేవలకు ప్రతిభా పురస్కారాలు
- పాల్గొన్న ఎమ్మెల్సీ, కౌడా చైర్పర్సన్, కమిషనర్, మాజీ మేయర్

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్ల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాగిరెడ్డి కళాక్షేత్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం వాలంటీర్లకు వందనం నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్రగా విభజించి నగదు పురస్కారాలకు ఎంపిక చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యునిగా మమేకమై తెల్లవారకముందే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లను అందజేయడంతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అత్యంత క్రియాశీలకంగా పని చేస్తున్నారన్నారు. వీరి అమూల్యమైన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే మరింత న్యాయం చేస్తారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చిట్టచివరి పేద లబ్ధిదారునికి కూడా సంక్షేమ పథకాలను అందించడంలో వలంటీర్ల సేవలు అమోఘమన్నారు. కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి మాట్లాడుతూ జగనన్న సైన్యంగా వాలంటీర్లు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో సుమారు 1,543 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాల ద్వారా సుమారు రెండు కోట్ల 81 లక్షల రూపాయల లబ్ధిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల ఇంటికే పథకాల లబ్ధిని చేర్చడంలో ఉత్తమ సేవలు అందించిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసి పురస్కారాలు అందిస్తోందన్నారు. సమావేశం అనంతరం పురస్కారాలకు ఎంపికైన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు.టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్ స్వాగతో పన్యాసం చేయగా నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు కంపర బాబి, నల్లబిల్లి సుజాత, బొర్రా రమణ, పలక సూర్య కుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ మాధవి, పలువురు నాయకులు, కార్యకర్తలు వివిధ డివిజన్ల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధం'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేనపార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో శనివారం ఆకాశాన్ని అంటుతున్న ఆస్తిపన్నుపై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం స్థానిక బాలాజీ చెరువు సెంటరు దేవాలయం వీధి ప్రాంతం వద్ద జనసేన పార్టీ సిటి సహాయ కార్యదర్శి మిరియాల హైమవతి మరియు 36 డివిజన్ అధ్యక్షులు సుంకర సురేష్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుంకర సురేష్ మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ అయిదు సంవత్సరాల పాలనలో చేస్తున్న ఆగడాలు, ప్రజల మీద చేస్తున్న వ్యాపార విధానాలని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. ప్రతి మనిషిమీద ఏదోరకంగా పన్ను భారం పడేలా ఈ వై.సి.పి. ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఆస్తిపన్నుని ఆస్తి విలువతో లెక్కిస్తూ వడ్డిస్తున్నారనీ ఇలాగ చేసుకుంటూపోతే సుమారు అయిదు సంవత్సరాలకి దాదాపు రెట్టింపు అవుతాదనీ అపుడు సొంత ఇంటిలో ఉంటూ పన్నులు కట్టుకోలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. నివాసస్థలాలకే ఇలా ఉంటే ఇక వ్యాపార సముదాయాల పరిస్థితి అధ్వాహ్నం లాగ ఉందన్నారు. పన్ను మీద రెండురూపాయల వడ్డీ సంవత్సరం మొదలునుండే వసూలు చేస్తున్నారనీ ఇలా నగరానికి ఆపక్క సర్పవరంలో గానీ, ఈపక్క తూరంగిలో గానీ లేదే ఒక్క కాకినాడలోనే ఏంటని ప్రశ్నించారు. కాకినాడ పేద ప్రజలకు ఇళ్ళు అని చెప్పి నగర బహిష్కరణ చేస్తూ ఎక్కడో నివాసాలు కల్పిస్తున్నట్టు చేస్తూ మొత్తం ప్రజలని తరలించే చీకటి ప్రణాళిక రహస్యంగా ఏదన్నా ఉందా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ ఆపేందుకు జనసేనపార్టీ సిద్ధం అనీ రాబోయే నలభైరోజుల తరువాత జరిగే ఎన్నికలలో ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వై.ఎస్.ఆర్ పార్టీని దించేందుకు మేము సిద్ధం అని స్థానికులు అంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు చీకట్ల శ్రీనివాసు, సహాయ కార్యదర్శి సాధనాల రమేష్ (గంగాధర్), మిరియాల చినబాబు (నారాయణరావు) తదితరులు పాల్గొన్నారు.

ఇర్రిపాకలో జరిగే కోటి పార్టీవలింగ రుద్రాభిషేకంకు

పూజ్య శ్రీశ్రీశ్రీ మాత శివానంద సరస్వతి వారిని ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్న్యూస్ : ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి పార్థివ లింగ రుద్రాభిషేకం (మట్టి శివలింగాలు)కు పూజ్య శ్రీశ్రీశ్రీ మాత శివానంద సరస్వతి వారికి శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లి కృష్ణానగర్ ఆశ్రమంలో కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మా స్వగ్రామం ఇర్రిపాకలో నిర్వహించే ఫిబ్రవరి 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు భారతదేశంలో ఎక్కడ నిర్వహించనునటువంటి కోటి పార్థివలింగాలతో కోటి పార్థివలింగ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పూజ్య శ్రీ శ్రీ శ్రీ మాత శివానంద సరస్వతి వారికి ఆహ్వాన పత్రం అందించి 11 రోజుల్లో ఏదో ఒక రోజు రావాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాతాజీ స్పందిస్తూ ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాముడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శివరామ బాలభక్త భజన సమాజంను, గ్రామ పురోహితులకు సన్మానం

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో రథసప్తమి పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమై శనివారం ఉదయం వరకు ఏక ఘంటాపథంగా నిర్వహించిన ఏకాహం కార్యక్రమంలో శ్రీ శివరామ బాల భక్త భజన సమాజం సభ్యులను, గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాసశర్మను శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన రామాలయం వద్ద గత 10 సంవత్సరాల నుండి ఈ ఏకాహం కార్యక్రమం నిర్విరామంగా నిర్వహించడానికి ప్రొత్సహించిన శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావుకు, గ్రామ పురోహితులు శ్రీనివాసశర్మకు, భజన సంఘం సభ్యులు పొతిరెడ్డి బుజ్జి, మణుగుల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులకు వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ నాయకులకు, శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చేయించడానికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి పేరుపేరున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దీనిలో భాగంగా ఈ ఏకాహంలో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివిధ భజన సమాజాల సభ్యులను కూడా సత్కరించడం జరిగింది.

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పొటెత్తిన భక్తులు

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు, మరియు దేవస్థాన చైర్మన్ కర్రి జగదీశ్వరరావులు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.3,50,200/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.76,424/-లు, కేశఖండన ద్వారా రూ.5,560/-, తులాభారం ద్వారా రూ.400/- వెరశి రూ.4,32,584/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బందికృష్ణ,మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక శానిటేషన్ నిర్వహించిన పారిశుద్ధ్య సిబ్బంది

పెద్దాపురం,మేజర్‌న్యూస్: పెద్దాపురం పురపాలక సంఘంలో శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో స్థానిక 27, 14, 17, 1 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పూడిక తీతలుతో పాటు, పలు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి, వార్డులలోని ప్రజలకు శానిటేషన్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ మేస్త్రిలు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఠాపురం బీసీ విభాగ నియోజకవర్గ కన్వీనర్‌గా తెడ్లపు చిన్నారావు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన బీసీవర్గాలకు అందేలా పార్టీబలోపేతానికి నియోజకవర్గం కృషి చేస్తానని వైసీపీపార్టీ విభాగ బీసీ కన్వీనర్ తెడ్లపు చిన్నారావు పేర్కొన్నారు. కాకినాడ జిల్లాపిఠాపురం రాజా రావు వెంకటగంగాధర్ రామారావు కోటలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీ కార్యాలయంలో తెడ్లపు చిన్నారావు ఎమ్మెల్యే దొరబాబుని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వైసిపి పార్టీ బీసీ విభాగ కన్వీనర్‌గా గతంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవులు రావడంలో సహకరించిన ఎమ్మెల్యే దొరబాబు వైసిపిపార్టీ జిల్లాప్రధానకార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దొరబాబు గొల్లప్రోలు నాయకులు బీసీ విభాగం కన్వీనర్ చిన్నారావును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే దొరబాబు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేతలు అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు మొగలిమాణిక్యాలరావు మొగలి సాంబశివ వైఎస్ఆర్ పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడుమైనంరాజా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లాకుల వారి పాలెం భక్తాంజనేయ స్వామి వారి ఏకాహ మహోత్సవాలు

- ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఉత్సవాలు

- పటిక బెల్లం తులాభారం ఇక్కడ ప్రత్యేకత

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఏకాహ మహోత్సవాలు ఫిబ్రవరి 20వ తేదీ మంగళవారం నుండి 24వ తేదీ స్థిర వారం వరకు అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు గ్రామ సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు (కోటా శ్రీను) తెలియజేశారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న నల్లకులవారిపాలెం గ్రామంలో భక్తాంజనేయ స్వామి వారి ఆలయం నిర్మించి 51 సంవత్సరాలు పూర్తికావడంతో ఈ ఏడాది అంగరంగ వైభవంగా స్వామివారి 51 వ వార్షికోత్సవ మహోత్సవాలను నిర్వహించడానికి గ్రామస్తులు ఉత్సవ కమిటీ సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఫిబ్రవరి 20వ తేదీ మంగళవారం ఉత్సవాలు ప్రారంభమవుతాయని ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. 21వ తేదీ ఉదయం శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతేంద్రుల ఆశీస్సులతో హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. 22వ తారీఖు ఉదయం స్వామివారికి లక్ష తమలపాకుల పూజ జరుగుతుందన్నారు. 23వ తేదీన బ్రహ్మశ్రీ డాక్టర్ గన్నవరపు శంకర్ శర్మ వేద పండితులు మరియు సంస్కృత ఉపన్యాసకులు తణుకు వారిచే ఆంజనేయస్వామి వైశిష్యం పై ప్రవచనాలు కార్యక్రమం తదుపరి రాత్రి నరుకుల సాయి ప్రియ శిష్య బృందం ఖండవల్లి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. ఫిబ్రవరి 23 వ తేదీ ద్వాదశి వ్రతం మహత్యం ప్రవచనాలు సుందరకాండ పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఫిబ్రవరి 24వ తేదీ స్థిరవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఉంటుంద న్నారు ఉత్సవాలు 5 రోజులు భక్తాంజనేయ స్వామి వారికి పిల్లలు పెద్దలు పటిక బెల్లం తులాభారం మొక్కుబడులు తీర్చుకునే నిమిత్తం రెండు కాటాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇక్కడ జరిగే ఉత్సవాలలో ప్రత్యేకత భక్తులు పటిక బెల్లం తులాభారం వేసుకుని స్వామివారికి సమర్పించడం ఆ పటిక బెల్లాన్ని ఉత్సవ కమిటీ వారు భక్తులందరికీ ప్రసాదంగా పంచటం ప్రతిసారి ఉత్సవాల్లో సాంప్రదా యంగా వస్తుందని ఈసారి మరింత ఎక్కువ మంది భక్తులు ఉత్సవ కమిటీ వారిని పటిక బెల్లం తులాభారం కోసం సంప్రదిస్తున్నారని ఆయన తెలియజేశారు. అలాగే భజన కాలక్షేపాలు కోలాటాలు ప్రవచనాలు నిత్యం జరుగుతాయి అన్నారు ప్రతిరోజు రాత్రి తెలుగు రాష్ట్రాల్లోని ఏరి కోరిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రతిరోజు భోజన సదుపాయం కల్పించామన్నారు ఉత్సవాలు జరిగినన్ని రోజులు ప్రతిరోజు సాయంత్రం మారుతి దీపావళి హోల్ సేల్ బానసంచా పెరవలి వారిచే అద్భుతమైన బాణసంచా కాల్చ బడుతుందన్నారు నల్లాకులవారిపాలెం గ్రామస్తులు పరిసర గ్రామాల

ప్రజలు కూరగాయలు వర్తక సంఘం భక్తాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ సంయుక్త సహకారంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు స్వామి వారి 51వ వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం చలువపందిర్లు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించటం ప్రారంభమైంది ఇక్కడ ఆలయం చిన్నదైనప్పటికీ స్వామి వారు మహిమాన్వితులుగా పేరు ఉండటంతో ఎక్కడెక్కడ నుంచో భక్తులు తరలివస్తుంటారు ఆలయం ఎంత చిన్నదో ఈ గ్రామం కూడా అంతే చిన్నది ఇక్కడి గ్రామస్తులు ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా గత 51 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సొగసు ఉట్టిపడేలా స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడం విశేషం ప్రజలను ఆధ్యాత్మిక దిశగా యువతను సన్మార్గం వైపు నడిచే విధంగా ఇక్కడ పెద్దలు ప్రజలు కృషి చేస్తున్నారు . పరిసర ప్రాంతాల ప్రజలు స్వామివారి భక్తులు ఈ ఉత్సవాల్లో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పెరవలి పోలీస్ వారు సహకరిస్తున్నారని ఈ సంవత్సరం కూడా పెరవలి ఎస్ఐ ఏ జి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో పెరవలి పోలీస్ వారు ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేటట్లు సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను నిలబెట్టుకున్నాము

- అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

పెదపూడి, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకున్నామని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి మాత్రమే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పెదపూడి మండలంలోని కైకవోలు, కాండ్రేగుల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను ఆయా సర్పంచ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కైకవోలులో రూ. 25 లక్షలతో నిర్మించిన సచివాలయం పైఅంతస్తు ను, రూ. 21.50 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాండ్రేగుల గ్రామంలో రూ.53 లక్షలతో నిర్మించిన మంచి నీటి పథకం పనులు, రూ.25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు మరియు డ్రైన్ లను, రూ.3 లక్షలతో నిర్మించిన అంగన్వాడి ప్రహరీ గోడ, ఎస్సీ పేటలో రూ.8.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే సత్తి, సతీమణి ఆదిలక్ష్మి దంపతులు ప్రారంభించారు. అనంతరం రూ. 43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.25.70 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ చెప్పిన సమయానికి అమలుపరుస్తున్నామని తెలియజేశారు. ప్రజలకు మంచి జరిగింది అనుకుంటేనే ఓటు వేయాలని, లేకపోతే వొద్దని, తాను ఎమీ ఇబ్బంది పడనని ఎమ్మెల్యే సత్తి సూర్యానారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జడ్పీటీసీ పేపకాయల వెంకటలక్ష్మి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, కాండ్రేగుల ఎంపీటీసీ పేపకాయల వెంకట రమణ, కైకవోలు సర్పంచ్ నూని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి

- ఎంపిపి

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు, ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ పథకాలు అమలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ లకు తగు సూచనలు ఇస్తూ బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన గుడ్డివానిచింత వద్ద గల సత్యకస్తూరి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గం.కు నిర్వహించే వాలంటీర్స్ వందనం కార్యక్రమంకు అందరు వాలంటీర్‌లు హాజరు అయ్యేలా చూడాలని, ఏర్పాట్లు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్‌మోహన్, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, రాజా తదితరులు పాల్గొన్నారు.

రాజబాబు ఆధ్వర్యంలో 102వ రోజు మహాసంకల్పయాత్ర

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం గ్రామంలో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో శనివారం 102వ రోజు మహాసంకల్పయాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన పార్టీ అధికారంలోకి రావాలని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజబాబు అల్లవరంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గ్రామాలలో తాగునీరు అందించలేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహాసంకల్పయాత్రలో రాజబాబుకు మహిళలు వివరించారు. జనసేన పార్టీ అయినా ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చికిలే చిట్టిబాబు, మోకా బాలయోగి, కంకిపాటి చిన్న వీరబాబు, పిల్లా ప్రసాదు, సందడి శ్రీను, కామిశెట్టి వెంకటరత్నం, కంకిపాటి అరుణ, కంకిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యుపీహెచ్‌సీలను సందర్శించిన కమిషనర్

- వైద్యసేవలు, వసతులపై ఆరా

కాకినాడ, మేజర్ న్యూస్ : గాంధీనగర్, రామారావుపేటలలోని వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు శనివారం సందర్శించారు. ఆయా యూపీహెచ్‌సీలలో అందుతున్న వైద్యసేవలను ఆరా తీవారు. అందుబాటులో ఉన్న వసతులు, కల్పించాల్సిన సౌకర్యాలను అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రాల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ ప్రజలకు చేరువగా వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్యకేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్కడ ఉన్న సిబ్బంది కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట డిఈ సుబ్బారావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛత మనందరి బాధ్యత..

-మెరుగైన పారిశుధ్య నిర్వహణ దిశగా మంత్రి వేణుగోపాలకృష్ణ అధికారులకు దిశా నిర్దేశం

-ప్రజారోగ్య పరిరక్షణకు స్వచ్ఛత మన అందరీ బాధ్యత

-డా.వైయస్సార్ ఫీజు రియంబర్స్మెంట్ పెట్టారు

-నేడు ప్రాథమిక విద్య నుంచి ఆంగ్ల భాషను ప్రవేశపెట్టారు సీఎం జగన్మోహన్ రెడ్డి

-మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమండ్రి రూరల్/కాతేరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో నివసించే వారికి సైతం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తూ వారికి అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం, కాతేరు గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాతేరు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసు కొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు లబ్దిదారులకు ఏ మేరకు అందినవని వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం గ్రామంలో స్వయంగా మురుగు నీరుపారుదల సరిగ్గా లేని డ్రైనేజీ ని మంత్రి పారతో క్లీన్ చేశారు. పారిశుద్ధ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కొరకు కాలుష్య రహిత గ్రామాలు గా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని, ఆదిశగా అధికారి యంత్రాంగం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. నాడు తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి, వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యశించాలన్నదే లక్ష్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నేడు తండ్రి తగ్గ తనయుడు గా వైయస్ జగన్మోహన్ రెడ్డి మంచి ఆశయంతో పనిచేస్తూ పేద విద్యార్థులకు సమాజంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా ప్రాథమిక విద్య నుండే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రతి పేదవానికి మంచి చేసి చేయాలనే ఆశయంతో వాలంటరీ, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి నేరుగా గ్రామాల్లోని ప్రజల ఇంటి వద్దనే ప్రభుత్వం పాలన సాగిస్తుందని మంత్రి పేర్కొన్నారు. నేను పాలకుడును కాదని సేవకుడు మాత్రమేనని, ప్రజా సేవ కొరకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీ అందిస్తే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు విడతల్లో ఆసరా రుణమాఫీ చేసి ఆర్థిక భరోసాను కల్పించాలని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గలో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్ష నాయకులు అభివృద్ధికి అవాంతరాలు సృష్టిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలకు విమర్శ తప్ప పేద ప్రజలకు మంచి చేయాలని ఆలోచన లేదని అందువలన నియోజకవర్గం లోని పేదలకు అందించే 55 వేల ఇళ్ల స్థల పట్టాలకు అవాంతరాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సచివాలయం కన్వీనర్లు కొల్లు నాని, మద్ద దుర్గారావు, పెనుమాక సునీల్, స్థానిక నాయకులు ఆచంట కళ్యాణ్,వేజు వాసు, హనుమంతరావు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'స్వరమాధురి'లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్వరమాధురి సంగీత విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా గత నాలుగు రోజుల నుండి నిర్వహించబడిన సరస్వతి పూజ, స్వరార్చనతో పాటు గ్రంథ సమర్పణ కార్యక్రమాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. విద్యాలయ వ్యవస్థాపకులు పాండ్రంగి రాధాకృష్ణ నేతృత్వంలో శిష్యబృందం అనేక గీతాలు, వాద్యగోష్టిలతో సరస్వతి దేవి స్వరార్చన చేయడం అందరినీ అలరింపజేసింది. రాధాకృష్ణ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వసంత పంచమి వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం విద్యార్థుల స్వగృహాలలో కూడా సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. యాభై సరస్వతి విగ్రహాలను విద్యార్థినీ విద్యార్థులకు వసంత పంచమి సందర్భంగా అందజేసామని, వారివారి గృహాలలో కుటుంబ సభ్యులతో కలసి విద్యార్థులు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారన్నారు. కలకత్తా నుండి వచ్చిన కళాకారులచే రూపొందించబడిన అయిదు అడుగుల సరస్వతీ దేవి విగ్రహానికి ఈ సంవత్సరం విశేష పూజలు నిర్వహించామని, నాలుగు రోజులపాటు శిష్యులు, వారి కుటుంబసభ్యులు అమ్మవారిని దర్శించుకుని కీర్తనలతో అర్చన నిర్వహించారు. మధ్యసభ కమిటి సంయుక్త కార్యదర్శి డా॥ యాతగిరి పరశురామ్, తుంగమణి, కార్యవర్గ సభ్యులు ఉదయగిరి శేషగిరిరావు, శైలజతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని అర్చించినవారిలో ఉన్నారు. పురందరదాసుల కీర్తనలను తుంగమణి ఆలపించారు. విద్యార్థులు జె.శిరీష, జె.వైష్ణవి, శరణ్య, లాస్య, భవాని, వాణి, శారద, గీతిక, జగదీశ్వరి, శృతి, అమృతతో పాటు సంస్కృత పండితులు డా॥ పాండ్రంగి రమాదేవి, వరలక్ష్మి లు పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలి

- ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లిస్తాం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వేల కోట్ల బకాయిలను, ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను తక్షణం పరిష్కరించకపోతే ప్రభుత్వానికి ఉద్యోగులు తగిన సమాధానం చెబుతారని ఏపీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఏపీ జెఎసి దశల వారి ఆందోళనలో భాగంగా శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు ఉపాధ్యాయులు పించనర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను పించినర్ల సంఘ సీనియర్ నాయకులు కేజీకే మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ కార్యదర్శి వేణుమాధవరావు, నగర జేఏసీ అధ్యక్షులు సుబ్బారావునాయుడు, కన్వీనర్ ప్రవీణ్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పది నెలలుగా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పింఛన్లను తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తోందన్నారు. ఒకటవ తేదీ జీతానికి పెన్షన్ కి ఎదురు చూడవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఇలా జరగలేదని, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను నమ్మించి మోసం చేసింది అన్నారు. అధికారంలోకి రాగానే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి చేతులెత్తేసారని, 180 నెలలకు పైగా డీఏ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని , ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ ఏపీజీఎల్ఐ మంజూరు చేయడం లేదని జేఏసీ నాయకులు ఆరోపించారు. 12వ పిఆర్సి ప్రకటించినప్పటికీ కనీసం మధ్యతర భృతి కూడా ఇవ్వలేదని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు కూడా ఆగిపోయాయని... ఉద్యోగులు ఎల్టిసి,హోమ్ టౌన్ ఎప్పుడో మరిచిపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. ఉద్యోగులను పట్టించుకోని ఏ ప్రభుత్వం కూడా తిరిగి అధికారంలోకి రాలేదన్న విషయాన్ని గుర్తుతెరగాలన్నారు. ఈనెల 20వ తేదీన ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడలో జరిగే ధర్నాకు ఉద్యోగులు ఉపాధ్యాయులు, పించందర్లు,అధిక సంఖ్యలో వెళ్లి జయప్రదం చేయాలని, అలాగే అప్పటికి ప్రభుత్వం చర్చలకు పిలవకపోతే ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి షరీఫ్, రమేష్, పింఛన్దారుల సంఘ నాయకులు కేజీకే మూర్తి,సంజీవరావు,పార్వతి, ఎన్జీవో నగర్ సంఘ నాయకులు అనిల్ కుమార్ మీసాల మాధవరావు, ప్రతాప్ రాఘవరావు, సత్యనారాయణ రాజు, రాజశేఖర్, ఆనంద్, 4వ తరగతి ఉద్యోగ సంఘ నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గెజిటెడ్అధికారులు సంఘం తరఫున వ్యవసాయ అధికారులు శాంతా ఆలివ్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు పాల్గొని ఉద్యమానికి మద్దతు పలికారు.

-ఉద్యోగులు ర్యాలీ.. ఉద్యోగులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వైజంక్షన్ నుండి బయలుదేరిన ర్యాలీ జాంపేట, కోటగుమ్మం ఎన్జీవో హోం మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలాయంవరకు నిర్వహించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

సంక్షేమ పథకాలు అందించిన వైసిపికే ప్రజల మద్దతు

పిఠాపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. పిఠాపురాన్ని జనసేన టిడిపి నేతలు మాత్రం ప్రజలకు అందని ద్రాక్షలాంటి వాళ్ళన్నారు. కొంతలో కొంత పిలిస్తే పలికే స్వభావం ఉన్న నాయకురాలు ఆమెకు నచ్చిన నచ్చకపోయినా పార్టీలు పదవులు తోటి పని లేదు ప్రజల కష్టాలను తెలిసిన ఆమె ప్రజలకు మంచిచేసే రాజకీయ నాయకురాలు పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ ప్రస్తుత కాకినాడ ఎంపీ వంగా గీత రజక సంఘం నేత లోవరాజుకు కనిపిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల కడుపులు నింపుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితంఅన్నాడు. రజకులకు రైతులకు మంచి జరిపే ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నాడు. దీనిపై పిఠాపురం రజక సంఘాల ప్రజలు ఫ్యానుగుర్తు గుర్తుపెట్టుకుని మన రజక సంఘం ప్రజలు రైతులు వినియోగించుకోవాలని లోవరాజు పిలుపునిచ్చాడు.

చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం..

- కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ కె.నాగార్జున..

దేవిపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇందుకూరు పంచాయతీ పరిధిలో తమ్మిశెట్టివారి పెద్ద చెరువులో గుర్తుతెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ చెప్పిన వివరాల ప్రకారం చెరువులో మృతదేహం ఉందన్న సమాచారంతో సిబ్బందితో వెళ్లి,స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకి తీశారు.అది మగవాని దని, అలాగే ఒంటిమీద తెల్ల చొక్కా మీద,ఎరుపు రంగు గీతలతో ఉన్నాదన్నారు. నలుపురంగు నిక్కరు ఒడ్డున పడి ఉందన్నారు.మృతదేహం గుర్తుపట్టలేని విధంగా మారడాన్ని బట్టి 6 రోజులు అయిఉంతుందని తెలియజేసారు. మృతుని వయస్సు 25నుండి 35 సంవత్సరాల మద్య ఉంటుందన్నారు.కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. కె.వి.నాగార్జున తెలిపారు.

విద్యుత్ షాక

పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం కోసం 'ఉపన్యాస పోటీలు'

కాకినాడ, మేజర్ న్యూస్ : పార్లమెంట్ భవనంలో జరిగే జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2024 అనే కార్యక్రమం లో భాగంగా పార్లమెంట్ లో ప్రసంగించే అవకాశం కోసం ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ, కోనసీమ మరియు తూర్పు గోదావరి జిల్లాలలోని 18 -25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఈ పోటీలలో పాల్గొనవచ్చును. ఈ పోటీలు 'యంగ్ వాయిసెస్ : ఎంగేజ్ అండ్ ఎంపవర్ ఫర్ నేషన్స్ ట్రాన్స్ఫార్మేషన్' అనే అంశాలపై ఈ ఉపన్యాస పోటీలు ఉంటాయని, జిల్లాలో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర స్థాయి మరియు దేశ స్థాయిలలో పోటీలు ఉంటాయని, దేశ స్థాయిలో గెలిచిన విజేతలకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఈ నెల 20వ తేదీన మంగళవారం ఆన్‌లైన్ విర్చువల్ మోడ్‌లో జరుగుతుందని కావున జిల్లాలోని యువత దీన్ని సద్వినియోగించుకోవాలని,పేర్లనమోదుకోసం https://forms.gle/T6ywtiKT p5oGqSp b8 లింక్ ఉపయోగించుకోవాలని, ఇతర వివరములకు 8884763735 నెంబర్‌ను సంప్రదించవచ్చునని అయన తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

సామర్లకోట, మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దాపురం సబ్ స్టేషన్ పరిధి సామర్లకోట ప్రసన్నాంజనేయ నగర్ లో శుక్రవారం చోటు చేసుకుంది.సామర్లకోట బ్రౌన్ పేటకు చెందిన చెక్కా ఆనంద్ కుమార్ (27)గత కొన్ని సంవత్సరాలుగా పెద్దాపురం కి చెందిన కాంట్రాక్టర్ వద్ద స్తంభాల పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా శుక్రవారం యదావిధిగా పనికి వెళ్లిన ఆనంద్ కుమార్ సామర్లకోట ప్రసన్నాంజనేయనగర్లో పని చేస్తుండగా సుమారు సాయంత్రం 5:.30 గంటల సమయంలో విద్యుత్ స్తంభం పై పని చేస్తుండగా ఆనంద్ కుమార్ కి ఒక్కసారిగా విద్యుత్ షాక్ కి గురికావడంతో విద్యుత్ స్తంభం పై నుండి క్రింద పడి ఆనంద్ మృతి చెందాడు. మృతుడు కు భార్య,ఇద్దరు చిన్న కుమారులు వున్నారు.ఆనంద్ మృతి చెందడంతో సామర్లకోట బ్రౌన్ పేట లో విషాద ఛాయలు నెలకొన్నాయి.ప్రమాద సంఘటనకు సంబంధించి పోలీసులు కేసును నమోదుచేసి,మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆనంద్ కుమార్ మృతి చెందడం పట్ల సామర్లకోట,పెద్దాపురం పరిసర ప్రాంతాలకి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్లు, కార్మికులు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

అక్కచెల్లెమ్మల సొంతింటి కల జగనన్నతోనే సాధ్యం

- రాష్ట్రంలో 31 లక్షల అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇంటి స్థలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది
- హుకుంపేటలో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో 31 లక్షల అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను అందించి సొంత ఇంటి కలను నెరవేర్చిన మనసున్న ప్రజానేత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.శనివారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి 'డి' బ్లాక్ హుకుంపేట 224 టిడ్కో గృహాలను రాజమండ్రీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రూడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి మంత్రి వేణు గోపాలకృష్ణ టిడ్కో లబ్ధిదారులకు గృహ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల సొంతింటి కలను జగనన్న పాలనలో సాకారం అయ్యిందని ప్రతి ఒక్కరికీ సొంత గూడును కల్పించడమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు భరోసాగా నిలిచారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు టిడ్కో ఇల్లు అసంపూర్తిగా నిర్మించి ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి నిరుపేదలైన అక్క చెల్లెమ్మలకు టిడ్కో గృహాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించి అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను, పరిపాలనా సంస్కరణలు ద్వారా ప్రజలకు చేరవేసే బాధ్యతను తీసుకుని వాలంటరీ సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి గ్రామస్థాయిలోనే ప్రభుత్వ పథకాల లబ్ధిని అందిస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆశయం తప్ప ఆశ లేని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందుకు నిదర్శనంగా నేడు మోరంపూడి 'డి' బ్లాక్ 224 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందించడమే అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో సముచిత స్థానాన్ని పొందాలన్నదే సీఎం సంకల్పమన్నారు. ఆ లక్ష్యంతో అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపారన్నారు. తండ్రి డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 2.5 లక్షలతో పేదలకు ఖరీదైన వైద్యాన్ని అందిస్తే, నేడు ఆయన తనయుడుగా సీఎం జగన్మోహన్ రెడ్డి దానిని రు.25 లక్షలకు పెంచి పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమనదని అన్నారు. లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు పైబడుతున్నా నేటికీ సొంత ఇల్లు లేని పేదలెందరో ఉన్నారని..ఇది చాలా విచారకరమని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలనే తపనతో సీఎం జగనన్న కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమందికి ఇళ్ళ స్థలాలు, ఇళ్లు నిర్మిస్తూ కొత్త ఊళ్ళనే సృష్టిస్తున్నారు అన్నారు. కొన్ని చోట్ల సాంకేతిక ఇబ్బందులు, మరికొన్ని చోట్ల ప్రతిపక్ష నేతలు సృష్టించిన అడ్డంకులు అధిగమిస్తూ ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి సర్వం సిద్ధం చేస్తున్నామని, అందరికీ ఇళ్ళ స్థలాలు ఇచ్చి తీరతామని చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జగనన్న మాట ఇచ్చారంటే మడమ తిప్పరనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసును అన్నారు. హుకుంపేట గ్రామంలో టిడ్కో గృహాలలో కొన్ని మరమ్మత్తులు చేయాల్సి ఉందని, వాటన్నిటినీ మూడు నాలుగు రోజుల్లో అధికార్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తారన్నారు. లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాలు అందజేస్తున్నామని, మీ వద్ద ఉన్న డాక్యుమెంట్లు అధికారులకు చూపించి ఇంటి తాళాలు తీసుకోవచ్చునని చెప్పారు. సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసీ ఏడీసీ సత్యవేణి, వైసీపీ నాయకులు సంకిస భవానీ ప్రియ, పలువురు వార్డు ఇన్చార్జులు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, ఆర్ఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలను విడుదల చేయాలి

కొత్తపేట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ సి.పి.ఎస్ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తాలూకా కేంద్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 20వ తారీఖున ఉమ్మడి జిల్లాల కలెక్టరేట్ ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే 27వ తారీఖున విజయవాడలో వేలాది సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘాలతో ధర్నా చేయుటకు పూనుకున్నామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ.ఆర్.సి.టి.ఆర్ ని ప్రకటన చేసి,వెంటనే సిపిఎస్ ని రద్దు చేయాలని లేని పక్షంలో మార్చ్ 8 తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగ,కార్మిక సంఘాలు కలిసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎస్ జిల్లా కన్వీనర్ బండారు నారాయణ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీమోహన్, ఎస్టియు అధ్యక్షుడు రామచంద్ర ప్రసాద్,కార్యదర్శి బండారు శేషు,యుటిఎఫ్ అధ్యక్షుడు సూర్యారావు,కార్యదర్శి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత నియమాకాల చట్టం చేయాలి

- భారత్ ఆదివాసి పార్టీ డిమాండ్

దేవిపట్నం, మేజర్ న్యూస్ : జీవో నెంబర్ 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమాకల చట్టం చేయాలని, భారత్ ఆదివాసి పార్టీ జాతీయ ఉప అధ్యక్షుడు అరికే నీలకంఠం తెలిపారు. ఈ సందర్భంగా భారత్ ఆదివాసి పార్టీ జాతీయ ఉపఅధ్యక్షుడు ఆరికే నీలకంఠం మాట్లాడుతూ,భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అధ్యక్షతన రాష్ట్ర కమిటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జీవో నెంబర్ 3 స్థానంలో, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని,1/70 చట్టం,పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను పక్కాగా (పటిష్టంగా) అమలు చేయాలని,బోయ వాల్మీకులను,బెంతు ఒరియలను, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని,ఉమ్మడి పౌర స్మృతి యూ.సి.సి.ని రద్దు చేయాలన్నారు.అలాగే ఉమ్మడి అటవి సంరక్షణ బిల్లు 2023 రద్దు చేయాలని,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విద్యా వైద్యం ఆరోగ్యం ఉపాధి మొదలైన రంగాలకు ఖర్చు చేయాలని, పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం భారత్ ఆదివాసి పార్టీ జాతీయ ఉప అధ్యక్షుడు ఆరికే నీలకంఠం సమక్షంలో, నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మొట్టడం రాజబాబు, ఉపాధ్యక్షులుగా తెల్లం శేఖర్,సోదెం ముక్కయ్య అను తొమ్మిది మందిని ఎన్నుకున్నారన్నారు. ట్రెజరర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొదలైన వారిని ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉప అధ్యక్షుడు తెల్లం శేఖర్,సోదెం మొక్కయ్య,తెల్లం రవిప్రసాద్,సరియం కన్నపు రాజు,కొండ గొర్రి ధర్మారావు, డా.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

- భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ లు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి ఆదాయం రూ.32 లక్షలు సమకూరింది.

ఘనంగా ఈతకోట షిరిడి సాయిబాబా వారి ఆలయం 19వ వార్షికోత్సవం వేడుకలు

- భారీ అన్న సమారాధన - ఆలయ అభివృద్ధికి వంటిపల్లి పాపారావు రెండు లక్షల రూపాయల విరాళం

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం 19వ వార్షికోత్సవ వేడుకల్ని శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజామునే బాబావారికి భక్తులు పాలాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు మహిళలు, చిన్నారులు, విద్యార్థులు గ్రామ పెద్దలు ప్రజలు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీవారు ఏర్పాటు చేసిన అయ్యప్ప భక్తి రంజని పోగ్రామ్ భక్తిపాటలు అందర్ని ఆకట్టుకున్నాయి. శ్రీమురళికృష్ణ రైస్ మిల్ అధినేత వంటిపల్లి పాపారావు సాయిబాబావారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి రెండు లక్షల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ వత్సవాయి వెంకట సుబ్బరాజు (బాబిరాజు)కి, కమిటీ సభ్యులకి నగదు రూపంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వంటిపల్లి పాపారావును దుశ్శాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాపారావు మాట్లాడుతూ గ్రామంలో ఆలయాల అభివృద్ధి విషయంలో అందరు కూడా కలిసికట్టుగా ఐక్యంగా అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని ఆయన అభినందించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అభివృద్ధి కోసం తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), నాగిరెడ్డి దుర్గారావు, పోడూరి చింతరావు, జనిపిరెడ్డి గోవిందు, గంధ్రోతు సతీష్ బాబు, మల్లిపూడి శ్రీనివాస్, మానే రాంబాబు, వత్సవాయి కేశవరాజు, గంధ్రోతు సత్యనారాయణ, గుబ్బల శ్రీను, మండవల్లి రాజేష్, వేల్పూరి వీరన్న, నాగిరెడ్డి సత్యనారాయణ, కొప్పినీడి సత్తిపండు, జక్కవరపు సూరిబాబు, మానే లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శనివారం సుప్రీం కోర్టు వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయస్థాన ఆవరణలో "పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ వారు వివక్షకు, వేధింపులకు గురవుతున్నారని అన్నారు. పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించేందుకు చేయబడిన "పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013"లోని వివిధ అంశాలను గురించి వివరించారు. సహ ఉద్యోగులతో సోదరభావంతో మెలగాలని, వారికి ఇబ్బందికర పరిస్థితులకు గురిచేయరాదని అన్నారు. పని ప్రదేశాలలో మహిళలతో మాత్రమే కాకుండా కార్యాలయాలకు వచ్చే వారితో కూడా గౌరవంగా వ్యవహరించాలని అన్నారు. లైంగిక వేధింపులు, అసభ్యకర కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ఈ విషయాల పై చర్యలు తీసుకు నేందుకు ఆ సంస్థకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, తదితరులతో కూడిన "అంతర్గత ఫిర్యాదుల కమిటీ" ఉంటుందని తెలిపారు. పనిప్రదేశాలలో మహిళలకు ఎలాంటి లైంగిక వేధింపులు ఎదురైనా వెంటనే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని, విచారణ జరిపిన తరువాత తగు రీతిలో చర్యలు తీసుకుంటామని వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రత్యూష కుమారి మరియు 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ బి.పద్మ మాట్లాడుతూ బాధిత మహిళా లేదా ఆమె కుటుంబ సభ్యులు/స్నేహితులు ఫిర్యాదు చేయవచ్చని, మానసిక పరిస్థితి సరిగా లేని పక్షంలో ఆమె వైద్యుల సహాయంతో ఫిర్యాదు చేయగలరాని అన్నారు. వేధింపుల తీవ్రతను బట్టి వేధించినవారి విధుల నుండి తొలగించడం కూడా జరుగుతుందని అన్నారు. సదస్సులో రాజమహేంద్రవరం న్యాయస్థానాల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

దేనికి సిద్ధం..?

- ఆర్&ఆర్ పది లక్షల రూపాయలు ఇస్తానని మాట తప్పినందుకా..!
- మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జీ వంతల రాజేశ్వరి

వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ : దేనికి సిద్ధం, పోలవరం నిర్వాసితులకు 1లక్షా 15,000/-రూపాయలు ఇచ్చిన భూ పరిహారానికి 5,00000/-లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి మాట తప్పినందుకాని, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జీ వంతల రాజేశ్వరి, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం వరరామచంద్రాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వంలో నిర్వాసితులకు నిర్మించిన కాలనీలను ఈరోజు వరకు ఎందుకు నిర్వాసితులకు కేటాయించలేదో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారాని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పే మాయ మాటలను తిప్పి కొట్టేందుకు,నాయకులు,ప్రజలు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, సైనికులుగా,పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని "బాబు షూరిటీ"కార్యక్రమాన్ని, కుటుంబ సాధికారత, ఓటర్ వేరిఫికేషన్, ప్రతీ ఒక్కటీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలోతెలుగుదేశం పార్టీ, మండలకార్యదర్శి బురక కన్నా రావు, జెడ్పీ.టీ.సీ.వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీ.టీసీ ముత్యాల రామారావు, ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ , తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, ఐ.టీ.డీ.పీ.కన్వీనర్ ముత్యాలసిద్దు, రాష్ట్ర బి.సి, సెల్ అధ్యక్షులు నగేష్,రాష్ట్ర తెలుగు యువత ప్రధానకార్యదర్శి చందు, నియోజకవర్గం వాణిజ విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చిరాజు, మండల ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిలు బురకా సారయ్య, కారం సిరమయ్య, యూనిట్ ఇంచార్జీ ముత్యాల చంద్రశేఖర్, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం, తెలుగు మహిళ కార్యదర్శి వెంకమ్మ , పోడియం సావిత్రి, మైనార్టీ సెల్ కార్యదర్శి పులి సాహెబ్ , ముత్యాల శంకర్ రావు, బోధిబోయిన సురేష్ రావు, కుంజం బాపన దొర తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రదేశాల్లో రక్షణ చర్యలు శూన్యం!

- మృత్యుకుహరాలుగా మారుతున్న అటవీ ప్రాంతాలు - జాగ్రత్తలు పాటించకపోవడంతో తరచూ ప్రమాదాలు





రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్లో సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఒకరోజు ఆనందంగా గడుపుదామని పర్యాటక ప్రదేశాలకు వస్తున్న పర్యాటకులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల రంపచోడవరం, మారేడుమిల్లి పర్యాటక ప్రాంతాల్లో జరిగిన పలు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో పర్యాటకులు మృత్యువాత పడ్డారు. వారం రోజుల క్రితం పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులతో కలిసి ఆనందంగా గడపాలని వచ్చిన ఐదుగురు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులు ఐ.పోలవరం వద్ద సీతపల్లి వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. అలాగే కొద్ది రోజులు క్రితం రాజమహేంద్రవరం నుండి అదే ప్రాంతానికి వచ్చిన ఒక జంట వాగు దిగి మృత్యువాత పడ్డారు. ఈ విధంగా తరచూ ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. రంపచోడవరం, మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతాలకు పట్టణ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులు సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. విహారయాత్రలకు వచ్చే యువతీయువకులకు ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు. కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే కొండవాగుల్లో లోతు తెలియకుండా స్నానాలకు దిగి మృత్యువాత పడుతున్నారు.

ఐ.పోలవరం వద్ద సీతపల్లి వాగులో ఇప్పటికే చాలామంది ఈవిధంగా మృత్యువాత పడడం పలువురిని కలచివేస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పలు ప్రదేశాల్లో ఉన్న జలపాతాలు వద్ద కొంతమంది యువకులు తప్పతాగి మద్యం సీసాలు పగలుకొట్టడంపై పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలకు వచ్చే టూరిస్టులు నుండి టిక్కెట్ వసూలుపై ఉన్న శ్రద్ధ పర్యాటక ప్రదేశాల్లో రక్షణ చర్యలపై లేకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యాటక ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పర్యాటకులు సంఖ్య పెరిగినప్పుడు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే స్థానిక గిరిజనులకు ఇబ్బందులు పడుతున్నారు.

గ్రూప్ 2 పరీక్షలకు జిల్లాలో 53 కేంద్రాలు

- పరీక్షకు హాజరు కానున్న 18501 మంది అభ్యర్థులు
- ఉదయం 10.00నుంచి మ 1.00 వరకు పరీక్షలు
- జెసి తేజ్ భరత్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఫిబ్రవరి 25 వ తారీఖున 53 పరీక్షా కేంద్రాలలో ఏ పి పి ఏస్ సి గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ త